

4వ నివేదిక

అక్టోబర్ 24, 2026

# ఎప్పుడూ ఒంటరిని కాదు

పాస్టర్ డారియో-క్రొయేషియా

2020 మార్చి 22వ తేదీ ఉదయం ఐదు గంటల సమయం. పాస్టర్ డారియో ఒక్కసారిగా ఉలిక్కిపడి నిద్రలేచారు. అంత త్వరగా లేవాలని ఆయన అనుకోలేదు, కానీ అకస్మాత్తుగా ఆయనకు పూర్తి మెలకువ వచ్చింది. అంతేకాక, ఏదో పాట పాడాలనే బలమైన కోరిక ఆయనలో కలిగింది. నిశ్శబ్దంగా మంచం దిగి, తన గిటార్ను తీసుకుని ఆయన ఇలా పాడటం మొదలుపెట్టారు: "నేనెప్పుడూ ఒంటరిని కాను, నేనెప్పుడూ ఒంటరిని కాను..."

తర్వాతి ముప్పై నిమిషాల పాటు ఆయన అదే పాటను పదే పదే పాడారు. ఎందుకో ఆయనకు తెలియదు. ఆ తర్వాత, ఆయన తన మంచం పక్కన మోకరించి ప్రార్థించడం మొదలుపెట్టారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో తాను నిర్వహిస్తున్న ఆన్‌లైన్ సువార్త ప్రచార కార్యక్రమాల గురించి ఆయన ప్రార్థించారు. ప్రతిరోజూ ఎంతో నిబద్ధతతో ఆశాజనకమైన సందేశాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నప్పటికీ, వాటిని చూసేవారి సంఖ్య తక్కువగానే ఉండేది. ఆ సమావేశాల ద్వారా దేవుడు ప్రజల హృదయాలను తాకునట్లు చేయాలని ఆయన ప్రార్థించారు.కొంతసేపటి తర్వాత, ఆయన మరలా తన మంచం మీద పడుకుని, చేతులు ఆకాశం వైపు పైకి చాచి, ఆయన తన సంఘ సభ్యుల కోసం ప్రార్థించడం కొనసాగించారు. వారిని బలపరచి, ప్రోత్సహించమని, మరియు వారిని తనకు దగ్గరగా ఉంచుకోమని ఆయన దేవుణ్ణి వేడుకున్నారు.

పాస్టర్ డారియో క్రొయేషియాలోని జాగ్రెబ్ 1నందలి మొట్టమొదటి చారిత్రాత్మకమైన సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చిలో సేవ చేశారు. 1935లో క్రొయేషియా రాజధాని నగరంలో నిర్మించబడిన ఎడ్వెంటిస్టుల మొట్టమొదటి స్వంత ప్రార్థనా స్థలం. చట్టపరమైన మరియు సామాజిక సవాళ్లు ఉన్న కాలంలో, అంకితభావం గల సంఘ సభ్యులు దీనిని నిర్మించారు. ఈ సముదాయంలో అందమైన రెండు అంతస్తులు గల ఒక ప్రార్థనా మందిరం, సబ్బాతుబడి పాఠశాల గదులు, కార్యాలయాలు, ఒక గ్రంథాలయం, ఒక ప్రచురణ విభాగం, మరియు ప్రార్థనా మందిరానికి సరిగ్గా పైన ఉన్న అనేక అపార్ట్‌మెంట్లు ఉన్నాయి.

పాస్టర్ డారియో ఆ అపార్ట్‌మెంట్లలో ఒకదానిలో నివసించారు. ఉదయం

6:34 గంటలకు, పాస్టర్ డారియో ప్రార్థిస్తూ ఉండగా, భూకంపం వచ్చి , ఆయన నివసిస్తున్న భవనం మొత్తం తీవ్రంగా కంపించడం ప్రారంభించింది. బీరువాలు కిందపడిపోయాయి. గోడలు పగిలిపోయాయి. పాస్టర్ డారియో నేలమీద దొర్లిపడిపోయాడు. అయినను కంగారుపడలేదు. దేవుడు తోడుగా ఉన్నాడని అతనికి తెలుసు. అంతకు ముందే నేను ఒంటరిగా లేను " అని తాను పాడిన పాట "పాస్టర్ డారియో మనస్సులో నిండియున్నది. "దేవా, "నేను చనిపోయినను, సిద్ధంగా ఉన్నాను," అతను ప్రార్థించాడు.

ఆయనలో వణుకు కంగారు తగ్గినప్పుడు,సమీపంలోని భవనాల నుండి అరుపులు, కేకలు వినిపించాయి. భూకంపం వలన జాగ్రెబ్ అంతటా విధ్వంసం చోటు చేసుకొనెను. వెంటనే పాస్టర్ డారియో బయటకు పరుగెత్తాడు. భయాందోళనకు గురైన ఇరుగు పొరుగువారిని ఒక చోట చేర్చి,వారికి సహాయం సహాయం చేయసాగాడు. భయాందోళనకు గురైన వారిని ప్రశాంత పర్చాడు.

ఆ పట్టణం లోని జాగ్రెబ్ 1 సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్ దేవాలయంలో పాటు అనేక భవనాలు మరమ్మతులు చేయలేని విధంగా దెబ్బతిన్నాయి. ఉదయం 10:00 గంటలకు అతని ఫోన్ మోగడం ప్రారంభించింది. ఆందోళనకు గురైన అతని కుటుంబ సభ్యులు, జాగ్రెబ్ పట్టణాన్ని మూసివేస్తారు గనుక ఆ పట్టణం విడిచి రావాలని అతడిని కోరారు. అతని తల్లి కూడా ఇంటికి రావాలని చెప్పింది.

ఆ పరిస్థితులలో తాత్కాలికంగా, ఆ పట్టణాన్ని వదిలేయడమే తెలివైన పని అని ఆలోచించి, పాస్టర్ డారియో తన సూట్ కేసును సర్దుకోవడం ప్రారంభించాడు.

అప్పుడు అతని మనస్సులో కొన్ని స్పష్టమైన ఆలోచనలు మెదిలాయి. "ఎక్కడకు మీరు వెళ్తున్నారు ?"ఇంటికి ," అని చెప్పాడు."లేదు లేదు మీరు మీ ఆఫీసు కు వెళ్లండి". అను తలంపు కలిగింది. అతను ఏమి జరుగనైయున్నదో తెలియక, అతను ఆఫీసు కు వెళ్ళడానికి నిర్ణయించుకున్నాడు.

అతనికి ఆశ్చర్యం కలిగించేలాగా, అతని కార్యాలయం చెక్కుచెదరలేదు. సువార్త సమావేశాలను ప్రత్యక్ష ప్రసారం చేసే చిన్న స్టూడియోకు ఎలాంటి నష్టం కలుగలేదు. భూకంప తీవ్రత పరిశీలించడానికి, వెంటనే కాన్ఫరెన్స్ ప్రెసిడెంట్ వచ్చారు. భూకంపము కలిగినందువల్ల ఆన్‌లైన్ సమావేశాలు నిలుపు చేయడం అవసరమని ఆయన భావించారు. కానీ సాంకేతిక నిపుణులు వచ్చి, ప్రత్యక్ష ప్రసారం చేసే పరికరాలు పరిశీలించి, ఆరోజు ఆన్‌లైన్ సమావేశాలు ప్రసారం చేయవచ్చు" అని చెప్పారు.

కాన్ఫరెన్స్ ప్రెసిడెంట్ పాస్టర్ డారియోను "మీరుఆన్ లైన్ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం చేయడానికి సిద్ధంగా ఉన్నారా?" అని అడిగారు."అవును,నేను సిద్ధంగా ఉన్నాను " అని పాస్టర్ డారియో సంకోచం లేకుండా సమాధానం చెప్పాడు.

ఆ సాయంత్రం ఆన్ లైన్ కార్యక్రమం ప్రారంభం కాగానే, ఏదో విశేషం జరిగింది. కార్యక్రమాన్ని వీక్షించే వారి సంఖ్య ఒక్కసారిగా వేలల్లోకి పెరిగింది. భయంతో నిండిన ప్రజలు, దేవుని వర్తమానాలకొరకు నిరీక్షణతో ఎదురు చూస్తున్నారు. "చాలా మంది ప్రజలు మా కార్యక్రమాలను చూస్తూ ప్రోత్సహిస్తున్నారు. మా కార్యక్రమాలను కొనసాగించడానికి అది కీలకమైనది. అప్పుడు జరిగిన భూకంపం విషాదాన్ని దేవుడు ఒక నూతన ప్రారంభంగా ఉపయోగించుకున్నాడు" అని పాస్టర్ డారియో చెప్పారు. ఆ క్షణం నుండి, ఆన్‌లైన్ పరిచర్య అనూహ్యంగా విస్తరించింది. పాస్టర్ డారియో మరియు క్రొయేషియాలోని అనేక ఇతర ఎడ్వెంటిస్ట్ పాస్టర్లు, యూట్యూబ్ ఛానెల్లను ప్రారంభించారు, అవి ఈనాటికీ కొనసాగుతూ వేలాది మందికి చేరువవుతూ, వందలాది మందిలో బైబిల్ అధ్యయన ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

ఈ పెరుగుతున్న డిజిటల్ ప్రచారాన్ని గుర్తించి, పాస్టర్ డారియో ఇప్పుడు ట్రాన్స్-యూరోపియన్ డివిజన్‌లోని అడ్రియాటిక్ యూనియన్ కాన్ఫరెన్స్‌లో మీడియా మినిస్ట్రీస్ డైరెక్టరుగా సేవ చేస్తున్నారు.

క్రొయేషియాలోని జాగ్రెబ్ 1 కాంప్లెక్స్‌లోని కొన్ని భాగాలు భూకంపం నుండి బయటపడినప్పటికీ, చారిత్రాత్మకమైనదేవుని మందిరము బాగుచేయలేని విధంగా దెబ్బ తిన్నందుచేత కూల్చివేయవలసి వచ్చింది. సంఘ సభ్యులు చర్చి నిర్మాణం కొరకు వారి ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.వారి విశ్వాసాన్ని కొనసాగిస్తూ , తాత్కాలికంగా ఏర్పాటుచేసిన స్థలాలలో సబ్బాతు ఆరాధనలను నమ్మకంగా కొనసాగిస్తున్నారు. త్వరలో నూతన చర్చి భవనంలో దేవుని ఆరాధన చేయుటకు వారు ఆశతో ఎదురుచూస్తున్నారు.

ఈ త్రిమాసంలో , మీరు సమర్పించు 13వ సబ్బాతు కానుకలు, జాగ్రెబ్ 1 నందలి చర్చి కుటుంబానికి ఒక నూతన ఆలయము నిర్మించడానికి సహాయం చేస్తుంది. ఇక్కడ ఆరాధన, సువార్త ప్రచారం మరియు మరోసారి వర్ధిల్లవచ్చు. మా సోదరులకు సహాయం చేసినందుకు మీకు కృతజ్ఞతలు.క్రొయేషియాలోని సోదరులు మరియు సోదరీమణులు కేవలము చర్చి గోడలను మాత్రమే కాకుండా వారి పట్టణము యొక్క నిరీక్షణను పునర్నిర్మించారు.